## క్లుప్తంగా

### గణేశ్ నిమజ్జనం ఏర్పాట్లు పరిశీలన



పరిశీలిస్తున్న పోలీసులు

రామగుండం: గణపతి నవరాత్రోత్సవాల అనంతరం నిమజ్జనం ఏర్పాట్లలో భాగంగా శనివారం రామగుండం సీఐ యేరుకొండ చంద్రశేఖర్‌గౌడ్, అంతర్గాం, ఎన్టీపీసీ ఎస్సైలు బోగె సంతోష్‌కుమార్, జీవన్, గోలివాడ సర్పంచ్ ధర్ని రాజేశ్ తదితరులు గోలివాడ గోదావరినది శివారు ప్రదేశాన్ని పరిశీలించారు. 27, 28వ తేదీల్లో జరిగే గణపతి నిమజ్జనాన్ని పురస్కరించుకొని గోదావరినదిలో వరద నీటి పరిస్థితి, విగ్రహాలను గోదావరిలో వేసేందుకు క్రేన్లు, ఫ్లడ్ లైట్లు, మైక్ తదితర ఏర్పాట్లపై చర్చించారు.

### మట్టి గణపతులనే పూజిద్దాం



మట్టి గణపతులతో విద్యార్థులు

పెద్దపల్లిరూరల్: పట్టణంలోని ట్రినిటి సెకండరీ పాఠశాల విద్యార్థులు మట్టి గణపతులను తయారు చేశారు. నవరాత్రోత్సవాల్లో మట్టి గణపతులనే పూజిద్దామని కోరారు. రసాయనాలతో తయారు చేసిన విగ్రహాలతో ముప్పు పొంచి ఉందని ప్రిన్సిపాల్ రమేశ్ అన్నారు. మట్టి గణపతులనే ఇంటింటా ప్రతిష్ఠించుకుని నవరాత్రోత్సవాలను జరుపుకోవాలన్నారు.

**స్త్రీశిశు సంక్షేమంపై ప్రత్యేక శ్రద్ధ**

కాల్వశ్రీరాంపూర్: స్త్రీశిశు సంక్షేమంపై రాష్ట్ర సర్కార్ ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటోందని సర్పంచ్ దొంతరవేన రజిత అన్నారు. మండలంలోని ఇదులాపూర్ గ్రామంలో శనివారం ఐసీడీఎస్ నేతృత్వంలో అంగన్‌వాడీ కేంద్రంలో పౌష్టికాహారంపై మహిళలకు అవగాహన కల్పించారు. ఐసీడీఎస్ సూపర్‌వైజర్ సావిత్రి, అంగన్‌వాడీ టీచర్ శారద పాల్గొన్నారు.

### ఐటీఐలో ఖాళీ సీట్ల భర్తీకి అవకాశం

రామగుండం: నగరంలోని ఇండస్ట్రియల్ ట్రేనింగ్ ఇన్‌స్టిట్యూట్ (ఐటీఐ)లో ఖాళీ 20 వరకు దరఖాస్తు చేసుకునే అవకాశం కల్పించినట్లు ప్రిన్సిపాల్ సురేందర్ తెలిపారు. విద్యార్థులు గడువులోగా నేరుగా ఐటీఐలో సంప్రదించాలని, లేదా ఆన్‌లైన్‌లో అప్లై చేయాలని సూచించారు.

### అంగన్‌వాడీల ధర్నా



వినతిపత్రం ఇస్తున్న అంగన్‌వాడీ ఉద్యోగులు

మంథని: అంగన్‌వాడీ ఉద్యోగులు శనివారం మంథనిలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. తమ న్యాయమైన సమస్యలను సీఎం దృష్టికి తీసుకెళ్లాలని కార్యాలయంలో వినతిపత్రం అందించారు. అంగన్‌వాడీ యూనియన్ నాయకులు జ్యోతి, వనజారాణి, శోభ, హరిత, సులోచన, కృష్ణకుమారి, స్వరూప పాల్గొన్నారు.

### మదర్ థెరిస్సా కాలేజ్‌లో ఫ్రెషర్స్ డే



పెద్దపల్లిరూరల్: పెద్దపల్లిలోని మదర్ థెరిస్సా ఇంజనీరింగ్ కాలేజీలో శనివారం (సీఎస్సీ డిప్లొమా) ఫ్రెషర్స్ డే వేడుకలు జరుపుకున్నారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంపై పట్టు సాధిస్తేనే పోటీ ప్రపంచంలో సత్తా చాటుతారని ప్రిన్సిపాల్ శ్రీనివాస్ అన్నారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక ప్రదర్శనలు అలరించాయి. సీఎస్సీ హెచ్‌వోడీ శ్రీధర్, అకౌంట్ ఆఫీసర్ పవన్‌కుమార్, అకడమిక్ డైరెక్టర్ ఇజాజ్‌ఖాన్, అనిల్ పాల్గొన్నారు.

**ఉపాధి పనులపై సమీక్షా సమావేశం**

ఎలిగేడు: మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో శ్రీనివాసమూర్తి ఆధ్వర్యంలో ఉపాధిహామీ పనులపై సమీక్షా సమావేశం నిర్వహించారు. పండ్లమొక్కల పెంపకానికి చేపట్టాల్సిన చర్యలపై సలహాలు, సూచనలు చేశారు. స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమాల్లో భాగంగా అక్టోబర్ 2వరకు షెడ్యూల్ ప్రకారం గ్రామాల్లో స్వచ్ఛత కార్యక్రమాలు నిర్వహించాలని కార్యదర్శులను ఆదేశించారు. ఎంపీవో అనిల్‌రెడ్డి ఈజీఎస్ టీఏ రంజిత్, కార్యదర్శులు, ఫీల్డ్‌అసిస్టెంట్‌లు పాల్గొన్నారు.



## మద్యం ప్రియులకు అడ్డాగా.. పాఠశాల భవనం

రామగుండం: అంతర్గాం మండల పరిధిలోని విసంపేట గ్రామ శివారులోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల పాత భవనం మద్యపాన ప్రియులకు అడ్డాగా మారింది. పాత భవనం పక్కనే కొత్త భవనం నిర్మించినప్పటికీ పాత భవన ప్రాంగణం గేటు, గదులకు తలుపులు వేయకపోవడంతో గ్రామంలోని బెల్టు షాపులో మద్యం కొనుగోలు చేసి పాఠశాల పాత భవనంలోనే మద్యం సేవించి అక్కడే బీర్‌సీసాలు పడేస్తున్నారు. దీనిపై సంబంధిత గ్రామ ప్రజాప్రతినిధి దృష్టిసారించి చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.



## చెత్త ఏరి.. మొక్కలు నాటి

కోల్‌సిటీ: కార్పొరేషన్ పరిధిలో శనివారం స్వచ్ఛతాహిసేవా కార్యక్రమాన్ని చేపట్టారు. బల్దియా టీ జంక్షన్ వరకు చేపట్టిన ర్యాలీని మేయర్ బంగి అనిల్‌కుమార్ పచ్చజెండా ఊపి ప్రారంభించారు. ప్రజాప్రతినిధులు, మున్సిపల్ అధికారులు, సిబ్బంది, ఎన్‌సీసీ, ఎన్ఎస్ఎస్ క్యాడెట్లు, సాంస్కృతిక సారథి కళాకారుల బృందం ర్యాలీలో పాల్గొంది. గోదావరి పుష్కరఘాట్ వద్ద ప్లాస్టిక్ ఏరివేశారు. గోదావరి ఒడ్డున మొక్కలు నాటారు. మేయర్ మాట్లాడుతూ స్వచ్ఛ రామగుండంగా తీర్చిదిద్దే ప్రయత్నానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. బస్‌స్టాండ్, రైల్వేస్టేషన్, గోదావరి తీర ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి పెట్టి చెత్త రహితంగా తీర్చిదిద్దనున్నట్లు తెలిపారు. కమిషనర్ సీహెచ్.నాగేశ్వర్, కార్పొరేటర్లు, అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## జీతాల నుంచి కోతలు ఆపండి



మాట్లాడుతున్న రియాజ్ అహ్మద్

యైటింక్లయిన్‌కాలనీ: సింగరేణి కార్మికుల వేతనాల నుంచి వివిధ ట్యాక్స్‌ల పేరుతో కోతలను వెంటనే ఆపాలని హెచ్ఎంఎస్ రాష్ట్ర అధ్యక్షుడు రియాజ్ అహ్మద్ అన్నారు. శనివారం ఆయన మాట్లాడుతూ, కార్మికులకు ఏరియర్స్ చెల్లించకుండా యాజమాన్యం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందన్నారు. జాతీయ సంఘాలతో చర్చించకుండా ఏకపక్ష నిర్ణయాలతో యాజమాన్యం ఇష్టారీతిలో తీసుకుంటున్న చర్యలపై మండిపడ్డారు. సీనియారిటీ ప్రకారం బదిలీలు చేపట్టాలని, లేకుంటే కార్మికులతో ఆందోళన చేస్తామన్నారు. అనంతరం ఏఎల్‌పీ నూతన పిట్ కమిటీని ప్రకటించారు. ఉమామహేశ్వర్, జీవన్, రాజ్‌కుమార్, రంజిత్ క్రాంతి, శాంతిస్వరూప్, సురేందర్, వెంకటేశ్, రవి, దేవ, సంతోష్ పాల్గొన్నారు.

## తిరుగులేని రాజకీయ శక్తిగా బీఆర్‌ఎస్



పార్టీలోకి ఆహ్వానిస్తున్న చందర్

గోదావరిఖని: రాష్ట్రంలో తిరుగులేని రాజకీయ శక్తిగా బీఆర్‌ఎస్ ఆవిర్భవించిందని రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అన్నారు. శనివారం ఎమ్మెల్యే నివాసంలో జరిగిన కార్యక్రమంలో పెద్దంపేట్ గ్రామానికి చెందిన బీజేపీ నాయకులు పార్టీలో చేరగా ఎమ్మెల్యే కండువా కప్పి ఆహ్వానించారు. ఆయన మాట్లాడుతూ బీఆర్‌ఎస్ చేపడుతున్న అభివృద్ధి పథకాలకు ఆకర్షితులై బీజేపీ నాయకులు బండి మహేశ్‌గౌడ్, శ్రీనివాస్, మల్లేశ్, సతీశ్ పార్టీలో చేరారన్నారు. నాయకులు కొలిపాక మధుకర్‌రెడ్డి, అచ్చే వేణు పాల్గొన్నారు.

**చలో ఢిల్లీ పోస్టర్ ఆవిష్కరణ**

గోదావరిఖనిటౌన్: తెలంగాణ మాదిగ హక్కుల దండోర, హలో మాదిగ చలో ఢిల్లీ పోస్టర్‌ను ఎమ్మెల్యే కోరుకంటి చందర్ ఆవిష్కరించారు. రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఎస్సీల ఏబీసీడీ వర్గీకరణకై ఈ నెల 21, 22వ తేదీల్లో ఢిల్లీ జంతర్ మంతర్ దగ్గర టీఎంహెచ్‌డీ ఆధ్వర్యంలో మహాధర్నా చేపట్టనున్నట్లు మాదిగ హక్కుల దండోర రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుసనపెల్లి రవి, జిల్లా అధ్యక్షుడు కనుకుంట్ల సమ్మయ్య తెలిపారు. కార్పొరేషన్ నాయకులు నక్క సురేశ్, నాయకులు సంటి మల్లేశ్, ఓదెలు, ఇనుముల రమేశ్, బూడిది రాకేశ్, గజ్జల రాజేశం, మీసాల శంకర్, రాజు పాల్గొన్నారు.

## మట్టి వినాయకులనే పూజించండి



మట్టి ప్రతిమలు పంపిణీ చేస్తున్న జీఎం శ్రీనివాస్



మట్టి వినాయకులు అందిస్తున్న జీఎం సుధాకర్

గోదావరిఖని: పర్యావరణ పరిరక్షణకు మట్టి వినాయకులనే పూజించాలని ఆర్జీ–2 జీఎం ఎల్వీ సూర్యనారాయణ పేర్కొన్నారు. శనివారం జీఎం కార్యాలయం ఆవరణలో మట్టివినాయకులను పంపిణీ చేశారు. పర్యావరణ పరిరక్షణకు సింగరేణి యజమాన్యం ఎంతగానో కృషి చేస్తుందని, ఇందులో భాగంగా మట్టి వినాయకులను ఉచితంగా అందించి ప్రోత్సహిస్తుందన్నారు. కార్యక్రమంలో అధికారులు సురేష్, ధనుంజయ, మురళీకృష్ణ, రాజేంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

**నీటి కాలుష్యాన్ని నివారించండి**

గోదావరిఖని: గణపతి నవరాత్రుల్లో మట్టి వినాయకులను పూజించి నీటికాలుష్యాన్ని నివారించాలని ఆర్జీ–1 జీఎం చింతల శ్రీనివాస్ సూచించాఆరు. శనివారం జీఎం కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో గణపతి మట్టి విగ్రహాలను ఉచితంగా పంపిణీ చేశారు. ఏరియా ఇంజనీర్ రామ్మూర్తి, ఏజెంట్ చిలుక శ్రీనివాస్, ఎన్విరాన్‌మెంట్ అధికారి ఆంజనేయప్రసాద్, డీజీఎం క్వాలిటీ ఎస్.శ్రీధర్, డిప్యూటీ పర్సనల్ మేనేజర్ నరేశ్ చక్రవర్తి, సీనియర్ పీవో సారంగపాణి పాల్గొన్నారు.

**ఆర్జీ–3లో..**

రామగిరి: వినాయకచవితి పర్వాదినాన్ని పురస్కరించుకొని శనివారం ఆర్జీ–3 జీఎం సుదాకర్‌రావు ఆఫీస్ సిబ్బందికి మట్టి వినాయక ప్రతిమలను అందజేశారు. సేవా సమితివారు తయారుచేసిన పర్యావరణ హిత వినాయకులను పంపిణీ చేయడం జరుగుతుందని, సోమవారం 500 మట్టి వినాయకుల ప్రతిమలను సెంటనరీకాలనీ వాసులకు ఉచితంగా అందజేయనున్నట్లు పేర్కొన్నారు. అధికారులు రాజారెడ్డి, పద్మరాజు, వెంకటరమణ, రవీందర్ రెడ్డి, సత్యనారాయణ, రాజేశ్వరి పాల్గొన్నారు.

## సంక్షిప్త వార్తలు

**✦సీపీఆర్ చేసి.. ప్రాణం పోసి**

కోల్‌సిటీ: జీజీహెచ్‌కు గణేశ్ అనే రోగికి సీపీఆర్ చేసి ప్రాణం పోశారు డాక్టర్ అశోక్. విరేచనాలు, ఇతర సమస్యలతో బాధపడుతున్న గణేశ్‌ను శనివారం జీజీహెచ్‌కు తీసుకొచ్చారు. పరిశీలించిన జనరల్ మెడిసిన్ హెచ్‌ఓడీ అశోక్ సుమారు అరగంటపాటు కార్డియోపల్మనరీ రీససిటేషన్ (సీపీఆర్) చేశారు. గణేశ్ శ్వాస తీసుకున్నాక మెరుగైన చికిత్స కోసం కరీంనగర్ తరలించారు.

**✦క్రిమిటోరియం వినియోగంలోకి తేవాలి**

కోల్‌సిటీ: గోదావరి నది ఒడ్డులోని హిందూ శ్మశాన వాటికలో పని చేయని గ్యాస్ ఆధారిత దహన వాటిక(క్రిమిటోరియం)ను వినియోగంలోకి తీసుకురావాలని ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ అధ్యక్షుడు మద్దెల దినేశ్ డిమాండ్ చేశారు. శనివారం క్రిమిటోరియాన్ని పరిశీలించి నగరపాలక సంస్థ అధికారుల పనితీరుపై పలు ఆరోపణలు చేశారు. సుమారు రూ.30లక్షలతో నిధులు వెచ్చించి ఏర్పాటు చేసిన క్రిమిటోరియం, రూ.60లక్షల నిధులతో నిర్మించిన షెడ్డును వృథాగా వదిలేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వినియోగంలోకి తీసుకురావాలని కోరారు.

**✦ఉచిత వైద్య శిబిరానికి స్పందన**

కాల్వశ్రీరాంపూర్: మండలంలోని పెగడపల్లిలో కొలనూర్ పీహెచ్‌సీకి చెందిన వైద్యులు శనివారం నిర్వహించిన ఉచిత హోమియో వైద్య శిబిరానికి స్పందన లభించింది. రోగులకు వైద్యపరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు.

**✦బోర్‌వెల్ పనులకు శంకుస్థాపన**

జూలపల్లి: మండలంలోని వెంకట్రావుపల్లె గ్రామంలోని యాదవ కమ్యూనిటీ భవన ఆవరణలో బోర్‌వెల్ వేసేందుకు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రఘువీర్‌సింగ్ శనివారం భూమిపూజ చేశారు.

**✦ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో నిరాహార దీక్ష**

పాలకుర్తి: పార్లమెంట్ సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లును ప్రవేశపెట్టి చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేస్తూ ఎమ్మార్పీఎస్ నాయకులు పాలకుర్తి మండల తహసీల్దార్ కార్యాలయంలో శనివారం రిలే నిరాహార దీక్షలు ప్రారంభించారు. నియోజకవర్గ ఇన్‌చార్జి మంద రవికుమార్ మాదిగ, మండల ఇన్‌చార్జి దశరథం, బూడిద మురళి, ఇంజపూరి మనోహర్, వేణు, నరేశ్ పాల్గొన్నారు.

**✦ఏకలవ్య సంఘంపై ఆరోపణలు సరికాదు**

మంథని: ఎరుకల ఏకలవ్య సంఘంపై నిరాధారమైన ఆరోపణలు చేస్తే సహించేది లేదని ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు కుర్ర లింగయ్య అన్నారు. శనివారం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో ఆయన మాట్లాడారు. సంఘం అభివృద్ధి కోసం కేటాయించిన భూమిని సొంత ఖర్చులతో అభివృద్ధి చేసుకున్నామన్నారు. ఇళ్లు కట్టుకోవడంతో పాటు పందుల షెడ్లు ఏర్పాటు చేసుకొని జీవనోపాధి పొందుతున్నామని తెలిపారు. ఆయా మండలాల బాధ్యులు సారయ్య, రాజయ్య, రాజేశం ఉన్నారు.

**✦క్రీడలతో మానసికోల్లాసం**

గోదావరిఖని: క్రీడలతో మానసికోల్లాసం కలుగుతుందని ఆర్జీ–1 జీఎం చింతల శ్రీనివాస్ అన్నారు. శనివారం వర్క్‌పీపుల్స్ స్పోర్ట్స్ గేమ్స్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న క్రీడాపోటీలను ఆయన ప్రారంభించారు. ఫుట్‌బాల్, చెస్, క్యారమ్, హాకీ, బాస్కెట్‌బాల్, లాన్‌టెన్నిస్, అథ్లెటిక్, మహిళలకు త్రోబాల్, స్విమ్మింగ్, షటిల్, టేబుల్ టెన్నిస్, వాలీబాల్, కబడ్డీ, క్రికెట్, బాడీ బిల్డింగ్ పోటీలు నిర్వహిస్తున్నామన్నారు. టీబీజీకేఎస్ ఉపాధ్యక్షుడు గండ్ర దామోదర్‌రావు, ఏజీఎం పర్సనల్ లక్ష్మీనారాయణగారు, సీనియర్ పీవో సారంగపాణి, సీఎంవోఏఐ నాయకులు శ్రీనివాస్, యూనియన్ నాయకులు పోశం, ఖయ్యూం, సదానందం, శ్రీనివాస్ పాల్గొన్నారు.

**✦సర్పంచ్, కార్యదర్శికి సన్మానం**

సుల్తానాబాద్‌రూరల్: మండలంలోని గర్రెపల్లి గ్రామం స్వచ్ఛ సర్వేక్షన్‌లో రాష్ట్రస్థాయి అవార్డు పొందిన సందర్భంగా శనివారం సర్పంచ్ వీరగోని సుజాత, కార్యదర్శి ప్రశాంత్‌ను గ్రామస్తులు సన్మానించారు. ఎంపీటీసీ పులి అనూష, ఉపసర్పంచ్ మధు, హెచ్ఎం మాధవీలత, సింగిల్‌విండో చైర్మన్ దీకొండ శ్రీనివాస్, మాజీ చైర్మన్ వీరగోని రమేశ్ గౌడ్, బొల్లం లక్ష్మణ్, సంపత్ ఉన్నారు.

**✦రత్నాపూర్‌లో స్వచ్ఛతా హి సేవా**

రామగిరి: మండలంలోని రత్నాపూర్‌లో శనివారం స్వచ్ఛతా హి సేవా కార్యక్రమం నిర్వహించారు. ఆయా వీధుల్లో పారిశుధ్య పనులు నిర్వహించారు. సర్పంచ్ ప్రతిమ పనులు పర్యవేక్షించారు. సెక్రటరీ రమ్య, వార్డుసభ్యుడు సదానందం పాల్గొన్నారు.

**✦మట్టి ప్రతిమల పంపిణీ**

పాలకుర్తి: పర్యావరణ పరిరక్షణ దృష్ట్యా మట్టి వినాయకులను పూజించాలని మండలంలోని యూనివర్సల్ ఇంగ్లీష్ మీడియం పాఠశాల విద్యార్థులు కోరారు. శనివారం విద్యార్థులు మట్టితో గణపతి విగ్రహాలను తయారుచేసి సమీపంలోని జీడీనగర్, బీసీకాలనీ, బోడగుట్టపల్లి, కన్నాల గ్రామాల్లో ఇంటింటికీ తిరిగి స్థానికులకు వినాయక ప్రతిమలు పంపిణీ చేశారు.

## పర్యావరణాన్ని రక్షించాలి



మట్టి ప్రతిమలు పంపిణీ చేస్తున్న ఎస్సై శ్రీధర్

ఓదెల: పర్యావరణాన్ని పరిరక్షించాలని పొత్కపల్లి ఎస్సై నూతి శ్రీధర్ కోరారు. శనివారం సదాశయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మట్టి వినాయక విగ్రహాలను భక్తులకు పంపిణీ చేశారు. ఫౌండేషన్ అధ్యక్షుడు డాక్టర్ భీష్మాచారి, ఆర్ఎంపీ ఇప్పలపల్లి వెంకటేశ్వర్లు, భక్తులు పాల్గొన్నారు.

**ఆలయంలో ప్రత్యేక పూజలు**

జూలపల్లి: మండలంలోని పెద్దాపూర్ గ్రామవాసి హైదరాబాద్‌లో ఇండస్ట్రియలిస్టుగా గుర్తింపు పొందిన బీజేపీ రాష్ట్ర ఓబీజీ మోర్చా ఎగ్జిక్యూటివ్ మెంబర్, అఖిల భారత యాదవ మహాసభ ఉపాధ్యక్షుడు జేకే శేఖర్ యాదవ్ ఐతరాజ్‌పల్లెలోని శ్రీకొదండ రామాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. పదిరోజుల క్రితం పెద్దపల్లి బీజేపీ అసెంబ్లీ టికెట్ కేటాయించాలని కోరుతూ పార్టీ రాష్ట్ర కార్యాలయంలో దరఖాస్తు సమర్పించారు. దీంతో నియోజకవర్గంలో పర్యటించే క్రమంలో ఆలయంలో పూజలు చేసి మొక్కులు చెల్లించినట్లు ఆయన తెలిపారు. ఆయన వెంట బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షుడు కంకణాల జ్యోతిబసు ఉన్నారు.

## ప్రజా సంక్షేమాన్ని పట్టించుకోని పాలకులు

పెద్దపల్లిరూరల్: జిల్లాగా పెద్దపల్లిని ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ పాలకులు అందుకు తగ్గట్టుగా అభివృద్ధి చేయడంపై ఎందుకు శ్రద్ధ చూపడంలేదని బీఎస్పీ నియోజకవర్గ ఇన్‌చార్జి దాసరి ఉష ప్రశ్నించారు. మున్సిపాలిటీలోని రెండోవార్డులో శనివారం ఇంటింటా ప్రచారం నిర్వహించారు. అనంతరం పలు పార్టీలకు చెందిన యువకులు, ముదిరాజ్ సంఘ నాయకులు పార్టీలో చేరగా కండువా కప్పి ఆహ్వానించారు. బీఎస్పీ నాయకులు ఎండీ.రియాజ్, అఖిల, శారద, బబ్లు, అజీం, చంద్రశేఖర్, మహేశ్, నిఖిల్, శివ ఉన్నారు.

## క్షీరాభిషేకం



ధర్మారం: ధర్మారం ఆర్టీసీ బస్‌స్టాండ్ అభివృద్ధి కోసం ప్రభుత్వం రూ.1.50కోట్ల కేటాయింపుపై హర్షం వ్యక్తం చేస్తూ శనివారం స్థానిక బస్‌స్టాండ్ ఆవరణలో బీఆర్ఎస్ నాయకులు సీఎం కేసీఆర్, మంత్రి కొప్పుల ఈశ్వర్ చిత్రపటాలకు క్షీరాభిషేకం చేశారు. సర్పంచ్ పుస్కూరి జితేందర్‌రావు, సహకార సంఘాల ఫోరం జిల్లా అధ్యక్షుడు ముత్యాల బలరాంరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ కోమటిరెడ్డి బుచ్చిరెడ్డి, ధర్మపురి దేవస్థానం ఆలయ కమిటీ డైరెక్టర్ జైన రాజమౌళి, మండల పరిషత్ కోఆప్షన్ సభ్యుడు ఎండీ రఫీ, మండల బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి కూరపాటి శ్రీనివాస్, దేవి రాజలింగయ్య, బాస తిరుపతిరావు, ఎండీ అజాం, తాటిపెల్లి ఈశ్వర్, దేవి రాజేందర్, కాంపెల్లి చంద్రశేఖర్, దేవి లావణ్య, ఆవుల లత పాల్గొన్నారు.

**చందా దుర్గయ్యకు నివాళి**

గోదావరిఖని: ఏఐటీయూసీ నేత చందా దుర్గయ్య వర్ధంతిని శనివారం స్థానిక యూనియన్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ అధ్యక్షుడు వాసిరెడ్డి సీతారామయ్య, అతడి కుమారుడు రఘు, నాయకులు పాల్గొన్నారు.

## స్వచ్ఛత పక్వాడ పకడ్బందీగా నిర్వహించాలి



వీడియో కాన్ఫరెన్స్‌లో ఆర్జీ–2 జీఎం

గోదావరిఖని: స్వచ్ఛత పక్వాడ పకడ్బందీగా నిర్వహించాలని సింగరేణి డైరెక్టర్లు ఎన్వీకే శ్రీనివాస్, వెంకటేశ్వర్‌రెడ్డి ఆదేశించారు. శనివారం అన్ని ఏరియాల జీఎంలతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడారు. కోల్ మినిస్ట్రీ ఆదేశాల మేరకు అన్ని ప్రభుత్వరంగ సంస్థల్లో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారని తెలిపారు. ఈనెల 17 నుంచి 31వరకు అన్ని ఏరియాల్లో స్వచ్ఛత పక్వాడ కార్యక్రమాలు గనులు, డిపార్ట్‌మెంట్‌లు, కార్యాలయాల్లో చేపట్టాలని సూచించారు. ఆర్జీ–1 జీఎం శ్రీనివాస్, ఏరియా ఇంజనీర్ రామ్మూర్తి పాల్గొన్నారు.

**ఆర్జీ–2 ఏరియాలో..**

స్వచ్ఛత పక్వాడ పురస్కరించుకుని ఆర్జీ–2 జీఎం ఎల్వీ సూర్యనారాయణతో డైరెక్టర్లు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడారు. సమావేశంలో అధికారులు అబ్దుల్ సలీం, రాజేంద్రప్రసాద్, ధనుంజయ, ప్రతాపగిరిరాజు పాల్గొన్నారు.

## యంత్ర విడిభాగాలు అందుబాటులో ఉంచాలి



మాట్లాడుతున్న డైరెక్టర్ సత్యనారాయణ

గోదావరిఖని: ఉత్పత్తి లక్ష్యాలకు ఇబ్బంది కలగకుండా యంత్ర విడిభాగాలు అందుబాటులో ఉంచాలని ఈఅండ్ఎం డైరెక్టర్ సత్యనారాయణ సూచించారు. ఆర్జీ–2 పరిధిలోని ఏరియా స్టోర్స్‌ను శనివారం సందర్శించారు. అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. స్టోర్స్‌లో ఉన్న మెటీరియల్, స్టాక్ పొజిషన్, శాప్ ఎంట్రీ తదితర విషయాలపై చర్చించారు. వర్క్‌షాప్‌లో మరమ్మతుల కోసం వచ్చే యంత్రాలు, పంపు మోటార్స్‌పై సమీక్షించి, బొగ్గు ఉత్పత్తి అవసరాలకు తగిన విధంగా విడి బాగాలు అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. ఆర్జీ–2 జీఎం ఎల్వీ సూర్యనారాయణ, వర్క్‌షాప్ జీఎం జేసురత్నయ్య, ఏరియా స్టోర్స్ డీజీఎం సుజన్‌మెహ్రా, ఏరియా వర్క్‌షాప్ డీజీఎం ఎర్రన్న, ఆర్జీ–1 ఏరియా వర్క్‌షాప్ డీజీఎం మదన్ మోహన్, ఎస్ఈ రాంరెడ్డి ఉన్నారు.

## ముందస్తుగా వినాయక చవితి



గణపతి పూజ

రామగుండం: అంతర్గాం మండల పరిధిలోని ముర్మూర్ ఆదర్శ అంగన్‌వాడీ కేంద్రంలో శనివారం ముందస్తుగా వినాయకచవితి వేడుకలు జరుపుకున్నారు. అంగన్‌వాడీ కేంద్రం నిర్వాహకురాలు పెండ్యాల విమలమ్మ, కార్యదర్శి శ్యాం, సిబ్బంది పీతాంబరి, జ్యోతిరామ్, లావణ్య, జ్యోతి, వనమా, ధనశ్రీ, లక్ష్మి ఉన్నారు.

## మహిళలకు రక్షణ వలయంగా అభయ

రామగిరి: అభయ యాప్ మహిళలకు రక్షణ వలయమని మంథని సీఐ సతీశ్ అన్నారు. శనివారం రామగిరి పోలీసుస్టేషన్ పరిధిలోని ఆటోలకు సెంటినరీకాలనీలో క్యూఆర్ కోడ్ స్టిక్కర్లు, యూనిక్ కోడ్‌లను అందజేశారు. కమిషనరేట్ పరిధిలోని మహిళలకు అత్యవసర సమయాల్లో, రాత్రి, పగటి పూట ప్రయాణాల్లో ఆటోల్లో, క్యాబ్‌లో ప్రయాణించే వారి భద్రతకు భరోసా కల్పించేందుకు ఆధునిక సాంకేతికను ఉపయోగించి భద్రతే లక్ష్యంగా అభయ మొబైల్ అప్లికేషన్ రూపొందించారని పేర్కొన్నారు. అనంతరం 100 ఆటోలకు క్యూఆర్ కోడ్ స్టిక్కర్లు అంటించారు. ఎస్సై రవిప్రసాద్ పాల్గొన్నారు.

**స్వచ్ఛత పరిశుభ్రతపై దృష్టిసారించాలి**

పెద్దపల్లిరూరల్: స్వచ్ఛత పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టిసారించి ఊరు, వాడలో స్వచ్ఛతాహీ సేవా కార్యక్రమాలను అక్టోబర్ రెండు దాకా నిర్వహించాలని స్వచ్ఛభారత్ మిషన్ జిల్లా కో ఆర్డినేటర్ రాఘవులు అన్నారు. స్థానిక ఎంపీడీ కార్యాలయంలో సమావేశమై పలు సూచనలు చేశారు. పంచాయతీలో పనిచేసే కార్మికులకు సఫాయిమిత్ర సురక్ష పేరిట ఆరోగ్య సేవలందించాలన్నారు. వాలంటీర్లు, యువత స్వచ్ఛందంగా సేవలందించేలా పోటీపడాలన్నారు. ఎంపీడీఓ రాజు, ఎంపీవో సుదర్శన్, రాఘవాపూర్ వైద్యాధికారి లావణ్య తదితరులున్నారు.

## స్వచ్ఛభారత్‌లో భాగస్వాములు కావాలి



అవగాహన ర్యాలీ

జూలపల్లి: గ్రామాల్లో అక్టోబరు 2 వరకు నిర్వహించే స్వచ్ఛ భారత్ మిషన్ (గ్రామీణ) కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఎంపీడీవో వేణుగోపాలరావు కోరారు. మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో స్వచ్ఛ భారత్ మిషన్ గ్రామీణ కార్యక్రమం 15రోజులు నిర్వహించడంపై అవగాహన కల్పించారు. అనంతరం ర్యాలీ నిర్వహించి మానవహారం ఏర్పాటు చేశారు. వైద్యాధికారి సంపత్‌రెడ్డి, ఎంపీవో కిరణ్, ఏపీఎం సుధాకర్, అంగన్వాడీ సూపర్‌వైజర్ లక్ష్మి పాల్గొన్నారు.

## బీజేపీలో చేరిక

ముత్తారం: మండలంలోని ఖమ్మంపల్లిలో శనివారం కర్రె జ్యోతి ఆధ్వర్యంలో బీఆర్ఎస్, కాంగ్రెస్‌కు చెందిన 50మంది నాయకులు బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు చందుపట్ల సునీల్‌రెడ్డి సమక్షంలో బీజేపీలో చేరారు. పార్టీ నాయకులు పోతరవేని క్రాంతికుమార్, పెయ్యల కుమార్, అల్లం మల్లున్, కెక్కర్ల మహేశ్, ఉప్పు వరుణ్, నాగరాజు పాల్గొన్నారు.

**ప్రయివేటు టీచర్లకు ఆర్థికబంధు ప్రకటించాలి**

రామగుండం: కోవిడ్‌తో రెండేళ్ల విద్యాసంస్థలు పూర్తిగా మూతపడడంతో ప్రయివేట్ టీచర్స్ ఆర్థిక ఇబ్బందులతో నేటికీ కోలుకోవడం లేదని, రాష్ట్ర ప్రభుత్వం కొన్ని వర్గాలకు ప్రకటించిన విధంగా ప్రయివేటు టీచర్లకు సైతం ఆర్థికబంధు ప్రకటించాలని ప్రయివేట్ టీచర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కన్నూరి లక్ష్మణ్‌రావు కోరారు. ఈ మేరకు శనివారం పట్టణంలోని అసోసియేషన్ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం పునరాలోచించి ప్రయివేటు టీచర్లకు ఆర్థిక భరోసా కల్పించాలని విజ్ఞప్తి చేశారు.

## ఎన్టీపీసీ యాజమాన్యానికి తొత్తుగా మారారు



మాట్లాడుతున్న కౌశిక హరి

జ్యోతినగర్: ఎన్టీపీసీ రామగుండం ప్రాజెక్టు కాంట్రాక్టు కార్మికుల అలవెన్స్ ఒప్పందంలో జాతీయ సంఘం నాయకుడు ఎన్టీపీసీ యాజమాన్యానికి తొత్తుగా మారాడని కార్మిక సంఘం నాయకుడు కౌశిక హరి ఆరోపించారు. శనివారం ప్రాజెక్టు లేబర్ గేట్‌లో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈనెల 1న హైదరాబాద్‌లోని రీజినల్ లేబర్ కమిషనర్ సమక్షంలో ఎన్టీపీసీ యాజమాన్యం, కార్మిక సంఘాల నాయకుల మధ్య ఒప్పందం జరిగిందన్నారు. జాతీయ సంఘం నాయకుడి చర్యలను యునైటెడ్ ఫోరం తరపున తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. సమావేశంలో గోదావరి యూనియన్ నాయకులు రాజమల్లు, సీఐటీయూ నాంసాని శంకర్, లక్ష్మారెడ్డి, శంకర్ పాల్గొన్నారు.